Andhra Jyothy 21/06/18




# నలుమూలల నుంచీ మెట్రో

- జూలై నెలాఖరుకు ఎల్‌బీనగర్ వరకు రైళ్లు
- ప్రారంభించనున్న సీఎం కేసీఆర్
- 16 కి.మీ.. 16 మెట్రో స్టేషన్లు
- ఎలక్ట్రిక్ వాహనాలకు ప్రాధాన్యం
- మెట్రో కారిడార్లలో ఎలక్ట్రిక్ వాహనాల చార్జింగ్ పాయింట్లు
- రైల్వే. బస్ స్టేషన్‌లతో అనుసంధానం
- 42 మల్టీ లెవల్ పార్కింగ్ కాంప్లెక్స్‌లు
- దశల వారీగా మెట్రో మొదటి దశ అందుబాటులోకి
- రెండో దశ మెట్రోకు సిద్ధమవుతున్న డీపీఆర్‌లు
- నగరంలో ఎక్కడి నుంచైనా మెట్రోలో ఎయిర్‌పోర్టుకు
- హైదరాబాద్‌లో మెట్రో విజయవంతం
- రోజూ 80 వేల మంది ప్రయాణం

2

భవిష్యత్ అవసరాలను సైతం దృష్టిలో ఉంచుకుని నగరం నలుమూలలకు మెట్రోరైలు ప్రయాణం అందుబాటులోకి తీసుకొచ్చేలా చర్యలు చేపట్టినట్లు మంత్రి కేటీఆర్ వెల్లడించారు. నాగోల్ నుంచి ఎల్‌బీనగర్, ఫలక్‌నుమా మీదుగా శంషాబాద్ వరకు, సికింద్రాబాద్ జేబీఎస్ నుంచి వచ్చే మెట్రో కారిడార్-2ను ఎయిర్‌పోర్టు వరకు అనుసంధానం చేయాలన్నది ప్రభుత్వ లక్ష్యమన్నారు. విశ్వనగరంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దాలంటే మెట్రోరైలు ప్రాజెక్టు ఎంతో కీలకమని స్పష్టం చేశారు.



అమీర్‌పేట టు ఎల్‌బీనగర్ మెట్రో ట్రయల్ రన్‌లో మంత్రి కేటీఆర్

